NACO
National AIDS Control Organisation
India's response to HIV & Sexually Transmitted Infections
Ministry of Health & Family Welfare, Government of India
www.naco.gov.in

सत्यमेव जयते
Ministry of Health & Family Welfare
Government of India

# ప్రతిసారి కండోమ్‌ను వాడటంతో పాటు ప్రెప్ (PrEP) మాత్రలను తీసుకోవడం మర్చిపోకండి హెచ్ఐవి రాకుండా ప్రతి రోజు సురక్షితంగా ఉండండి

SAMPOORNA SURAKSHA
SURAKSHA SE SAMPOORNA SURAKSHA TAK

## ప్రెప్ (PrEP) అంటే ఏమిటి?

- ప్రీఎక్స్‌పోజర్ ప్రొఫిలాక్సిస్ (PrEP) అనేది హెచ్ఐవి లేకపోయినప్పటికీ, పలువురు లైంగిక భాగస్వాములను కలిగి ఉండటం లేదా ఇంజెక్షన్ల ద్వారా మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల హెచ్ఐవి సోకే ప్రమాదాలు ఉన్న వారి కోసం ఉద్దేశించిన ఔషధం.
- సరైన విధంగా, సరైన సమయంలో, ప్రతి రోజు ప్రెప్‌ను తీసుకోవడం ద్వారా హెచ్ఐవి రాకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోగలరు.

## ప్రెప్ (PrEP) సురక్షితమైనదేనా?

ప్రెప్‌ను తీసుకోవడం సురక్షితమైనదే, కానీ వైద్యుల సూచన మేరకు మాత్రమే ప్రెప్‌ను తీసుకోండి.

# ప్రెప్ (PrEP), కండోమ్ కూడా కలిపి వాడండి!

ప్రెప్ ఔషధం మిమ్మల్ని హెచ్ఐవి నుండి మాత్రమే కాపాడగలదు, అయితే ఇతరత్రా లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు, అంటే ఎస్‌టిఐ నుండి అది కాపాడలేదు. కాబట్టి అన్ని రకాలుగా సెక్స్ చేసేటప్పుడు కండోమ్‌లను సక్రమంగా మరియు క్రమం తప్పకుండా ఉపయోగించడం తప్పనిసరి.

## ప్రెప్ (PrEP)ను నేను ఎంతకాలం తీసుకోవాలి?

ప్రెప్‌ను రోజుకు ఒకసారి మర్చిపోకుండా తీసుకోవాలి, లేకపోతే ఔషధం పనిచేయదు! దానితో పాటు, కిడ్నీల పనితీరును పరీక్షించేందుకు అలాగే ఇతరత్రా అంటువ్యాధులను గుర్తించేందుకు క్రమం తప్పకుండా రక్త పరీక్షలను కూడా తప్పనిసరిగా చేయించుకోవాలి.


## ప్రెప్ (PrEP)ను ఎవరెవరు తీసుకోవచ్చు?




హెచ్ఐవి పాజిటివ్ భాగస్వామి ఉన్నవారు



ఒకరి కంటే ఎక్కువ లైంగిక భాగస్వాములు ఉన్నవారు



సూదులు/సిరంజిలను పంచుకోవడం ద్వారా మాదక ద్రవ్యాలను తీసుకునేవారు

#IndiaFightsHIVandSTI

Follow us

ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097
"నేర్చుకో, అర్థంచేసుకో, చిరకాలం జీవించు"

హెచ్ఐవి మరియు ఎస్‌టిఐ సంబంధిత ఉచిత సంప్రదింపులు, సేవల కోసం సంపూర్ణ సురక్షా కేంద్రాన్ని ........................................................ సందర్శించండి లేదా మరింత సమాచారం కోసం నేషనల్ టోల్-ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్ లైన్ నంబర్ 1097కు కాల్ చేయండి